రైస్‌మిల్‌ను తనిఖీ చేస్తున్న పోలీసులు

రైస్‌మిల్లులను పరిశీలించిన పోలీసులు

సంగెం, సెప్టెంబర్ 22: కాపులకనపర్తి గ్రామంలోని సతీశ్ ఇండ్రస్ట్రీస్ రైస్‌మిల్, సాయి ఇండ్రస్ట్రీస్ రైస్‌మిల్‌ను ఆదివారం మామునూరు ఏసీపీ తిరుపతి సారథ్యంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై నరేశ్‌కుమార్‌తో కూడిన పోలీస్ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. సతీశ్ ఇండస్ట్రీస్ రైస్‌మిల్, సాయి ఇండస్ట్రీస్ రైస్‌మిల్ యాజమాన్యాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకుని కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను ప్రభుత్వానికి డెలివరీ చేయని నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందాలు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్న విషయం తలిసిందే. ఈ నేపథ్యంలో సదరు మిల్లుల్లో నేరం జరిగినట్లు అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చిన నివేదికలు, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు వివరాలు సేకరించారు.

అర్చకుడు సుదర్శనాచార్యులుకు డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న సుదర్శనాచార్యులు

గీసుగొండ, సెప్టెంబర్ 22 : ఊకల్ నాగేంద్రస్వామి ఆలయ ప్రధానార్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులుకు జ్యోతిష్య శాస్త్రంలో డాక్టరేట్‌తోపాటు సువర్ణ కంకణ ధారణ అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆదివారం విశ్వవేద విజ్ఞాన జ్యోతిష్య సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు ఈ అవార్డును శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రధానార్చకుడు సుగధం గురుకుల్‌శర్మ, కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ ప్రధానార్చకుడు చక్రధర్‌శర్మ, టీటీడీ అధికారి వేణుగోపాల్‌శర్మ, శంకర కంచికోట పీఠాధిపతి విజయబాల సుబ్రహ్మ ణేశ్వరస్వామి, శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అధికారి చక్రధర్‌శర్మ అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

రవీందర్ (ఫైల్)

వర్ధన్నపేట/కరీమాబాద్, సెప్టెంబర్ 22: రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి చెందిన ఘటన మామునూరు సమీపంలో ఆదివారం ఉదయం జరిగింది. చెన్నారం గ్రామానికి చెందిన ఇలాసాగరం రవీందర్(45) ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. రవీందర్ బైక్‌పై చెన్నారం నుంచి వరంగల్‌కు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. దీంతో రవీందర్‌కు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుర్తుతెలియని వ్యక్తికి గాయాలు

వరంగల్‌చౌరస్తా: రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివారం మధ్యాహ్నం చింతల్ ఆర్వోబీ పైనుంచి బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఎదురుగా వస్తున్న క్రేన్ ఢీకొట్టింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్పందించిన వాహనదారులు అతడిని అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

ఖిలావరంగల్‌లో మహిళకు..

ఖిలావరంగల్: రోడ్డు ప్రమాదంలో మహిళ గాయపడిన ఘటన ఖిలావరంగల్‌లో జరిగింది. మిల్స్‌కాలనీ సీఐ పీ మల్లయ్య తెలిపిన కథనం ప్రకారం.. పడమరకోటకు చెందిన అంగన్‌వాడీ టీచర్ వజ్రమ్మ డ్యూటీకి వెళ్తుండగా పూర్ణచందర్ హోటల్ వద్ద హుజూరాబాద్‌కు చెందిన రాజు అజాగ్రత్తగా బైక్ నడిపి ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. బాధితురాలి భర్త మైదం జయపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

నర్సంపేటలో దడువాయిలకు దుస్తుల పంపిణీ

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 22: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం పలువురు దడువాయిలకు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ దుస్తులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పలువురు డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

PLAY SCHOOL TEACHER JOB

★గీజుబాయ్ సెట్విన్ వారి దసరా Pre School టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం (PPTTC) ప్లే వే మెథడ్ బోధన, అక్టోబర్-2 నుండి ప్రారంభం. ట్రైనింగ్‌కి హాజరై SETWIN ద్వారా Govt. సర్టిఫికెట్ & ఉద్యోగం పొందండి. సెల్: 7382733795, 9491818630, HNK.
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సంక్షేమ హాస్టళ్లలో శుభ్రత పాటించాలి

- వంట కోసం తాజా సరుకులు అందించాలి
- విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి
- కలెక్టర్ సత్య శారద
- మండలంలోని వసతి గృహాల తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

మెడికల్ కిట్‌ను పరిశీలిస్తున్న సత్య శారద

దుగ్గొండి, సెప్టెంబర్ 22: జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం, గిర్నిబావిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల, మల్లంపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాయాన్ని ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెల్లో విద్యార్థులు రాసి వేసిన చీటీలను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి వార్డెన్లు, ప్రిన్సిపాళ్లకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలను పరిశీలించారు. హాజరు పట్టికలతోపాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత తరగతి గదులు, వంట శాలలు, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేశారు. టాయిలెట్స్, హాస్టల్ ఆవరణ, వంట చేసే ప్రాంతాలు, స్టోర్స్‌లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులు అందించాలని, హాస్టల్‌లో పరిసరాల శుభ్రత పాటించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై పిల్లలతో కలిసి చర్చించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నర్సంపేట ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లతో వైద్య పరీక్షలు చేయించాలని హాస్టళ్ల వార్డెన్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో అరుందతి, తహసీల్దార్ రవిచంద్రరెడ్డి, అధికారులు, వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు ఉన్నారు.

డ్రైవర్ అదృశ్యం

ఖిలావరంగల్, సెప్టెంబర్ 22: భార్యతో గొడవపడి భర్త అదృశ్యమైనట్లు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపారు. మహబూబాబాద్ నందనకాలనీకి చెందిన కారు డ్రైవర్ జలాల్ అహ్మద్(32) కరీమాబాద్ బీఆర్‌నగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఆదివారం భార్యతో పాటు మరికొంత మందితో గొడవ జరిగిందని లెటర్ రాసి తన తండ్రి సయ్యద్ అన్వర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాడు. అనంతరం ఇంట్లో నుంచి కారులో వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రేణుకాఎల్లమ్మ ఆలయంలో చోరీ

గీసుగొండ, సెప్టెంబర్ 22: వరంగల్ 16వ డివిజన్ గొర్రెకుంట కట్టమల్లన్న ఆలయం పక్కన ఉన్న రేణుకాఎల్లమ్మ ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు సీఐ బాబులాల్ తెలిపారు. అమ్మ వారి బంగారం ముక్కుపుల్ల, ముక్కు పోగు, వెండి ముక్కు పుడక, వెండి చంద్రవంకతోపాటు అమ్మ వారి విగ్రహానికి ఉన్న మూడు తులాల చేతి కడియాలు అపహరణకు గురైనట్లు తెలిపారు. వాటి విలువ రూ. 21,600 ఉంటుందన్నారు. అలాగే, పక్కనే ఉన్న కట్టమల్లన్న ఆలయ తాళాలు పగులగొట్టి, సీసీ కెమెరాలను ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ రంగరాజు శ్యామ్ సుందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

గ్రామ పంచాయతీ స్థలానికి హద్దులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 22: లెంకాలపల్లిలోని గ్రామ పంచాయతీ స్థలానికి అధికారులు ఆదివారం హద్దులు ఏర్పాటు చేశారు. గ్రామంలోని జీపీ కార్యాలయానికి సంబంధించిన స్థలాన్ని కొందరు అక్రమంగా విక్రయించారని మామిండ్ల ఐలయ్య ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎంపీడీవో నర్సింహమూర్తి స్పందించి జీపీ స్థలాన్ని జేసీబీతో చదును చేయించి హద్దులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం, విక్రయించడం నేరమని హెచ్చరించారు.

'ముదిరాజ్‌లకు సముచిత స్థానం ఇవ్వాలి'

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 22: రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత స్థానం కల్పించాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని షామీర్‌పేటలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, అంబర్‌పేటలో శంకర్‌ను మెపా రాష్ట్ర, జిల్లా కమిటీ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని అందించారు. రాష్ట్రంలోని ముదిరాజ్ సంఘాలతో ఐక్య కార్యాచరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, నీరటి రాజు, పెండ్యాల కృష్ణ, దుండి అశోక్, తోట రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

'సభను విజయవంతం చేయాలి'

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22: ఉద్యమకారుల ఫోరం 6వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజేరు అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను సన్మానించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, యాదగిరి, లింగమూర్తి, సంపత్, రజిని పాల్గొన్నారు.

టీఆర్ఎస్ఎం అవార్డులకు ప్రైవేట్ టీచర్లు

రాయపర్తి, సెప్టెంబర్ 22: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్-వరంగల్ జిల్లా శాఖ సారథ్యంలో అందజేయనున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు మండలం నుంచి తొమ్మిది మంది ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎంపికైనట్లు వడుప్సా మండలాధ్యక్షుడు తంగెళ్ల రవిచంద్ర తెలిపారు. వరంగల్ ఉర్సుగుట్టలోని నాని గార్డెన్స్‌లో వీరిని జిల్లా కమిటీ ఘనంగా సన్మానించనున్నట్లు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో తంగెళ్ల ఉమారాణి, పెదగొని సబిత (లహరి పబ్లిక్ స్కూల్-రాయపర్తి), టి.సుజాత, జీ రవీనారాజ్ (సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల-కాట్రపల్లి), డి.రమేశ్, వి.శేఖర్ (సరస్వతి విద్యానికేతన్-పెర్కవేడు), భూక్యా శంకర్ (నేతాజీ పబ్లిక్ స్కూల్-కొలన్‌పల్లి), ఎల్.అనిత, కె.దయాకర్ (శ్రీ మహాత్మా పబ్లిక్ స్కూల్-రాయపర్తి) ఉన్నారు.

'పొట్టి శ్రీరాములు పేరు తొలగించొద్దు'

ఖానాపురం, సెప్టెంబర్ 22: హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును రాష్ట్ర ప్రభుత్వం తొలగించొద్దని ఆర్య వైశ్య సంఘం మండల బాధ్యుడు మల్యాల పోశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పడిన నాటి నుంచి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును మార్చి నూతన పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు.

మాజీ ఎమ్మెల్యే నన్నపునేనిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్

నన్నపునేనికి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

ఖిలావరంగల్/గీసుగొండ, సెప్టెంబర్ 22: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్, సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్‌రెడ్డి పెరికవాడలోని ఆయన స్వగృహంలో ఆదివారం పరామర్శించారు. ఇటీవల నరేందర్ సోదరుడు రవీందర్ మృతి చెందిన విషయం తెలిసిందే. చల్లా వెంట నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, దొణికెల మల్లయ్య, జన్ను రాజు ఉన్నారు. అలాగే, గీసుగొండ మండలంలోని మచ్చాపురం గ్రామానికి చెందిన సంగినేని భిక్షపతి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్, నాయకులు పూండ్రు జైపాల్‌రెడ్డి, అంకతి నాగేశ్వర్‌రావు, కంబాల కోటి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌నాయక్‌కు పరామర్శ

రాయపర్తి: మండలంలోని ఊకల్ పరిధి బాలాజీతండాలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి మృతి చెందాడు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్లయ్యనాయక్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తండాకు చేరుకుని కేవ్లానాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు జాటోత్ హామ్యానాయక్, ఈదులకంటి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మంచినీళ్ల చెరువును పరిరక్షించుకోవాలి

సమావేశమైన యువజన సంఘాల ప్రతినిధులు

రాయపర్తి, సెప్టెంబర్ 22: మండలకేంద్రంలోని మంచినీళ్ల చెరువును కాలుష్య కోరల్లో నుంచి పరిరక్షించేందుకు మండల కేంద్రం వాసులు పార్టీలకతీతంగా నిర్వహించనున్న ఉద్యమాలు, పోరాటాలకు కలిసి రావాలని రాయపర్తి గ్రామ యువత కోరింది. ఆదివారం మండలకేంద్రంలోని అంగడి మైదానంలో యువజన సంఘాల సభ్యులు, ప్రతినిధులు, యువకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండున్నర గంటలపాటు మంచినీళ్ల చెరువులోని వ్యర్థాలను వదులుతుండడంతో రోజురోజుకూ మురికికూపంగా మారుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన వెదజల్లుతుండడంతో మండలకేంద్రంతోపాటు సమీప తండాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ నెల 25న రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో యువకులు బండారి అశోక్, ఎం సుధాకర్, మచ్చ రమేశ్, పరమేశ్వర్, సింహాద్రి, రాజు, కల్యాణ్, మధు, సందీప్‌కుమార్, రాకేశ్‌కుమార్, క్రాంతి, అభిషేక్, ధర్మరాజు, దినేశ్, రవి, అఫ్రోజ్ పాల్గొన్నారు.

లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాలలో అన్నదానం

విద్యార్థులకు భోజనం అందిస్తున్న కుటుంబ సభ్యులు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 22: యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాలలో ఆదివారం అన్నదానం చేశారు. హనుమకొండ జిల్లా దేవన్నపేటకు చెందిన చుంచు అరవింద్-నాగలక్ష్మి కుమారుడు దేవరాజ్ పుట్టిన రోజు వేడుకలను అంధుల పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ అంధ విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, కానిస్టేబుళ్లు కన్నె రాజు, బొట్టు కమలాకర్, కోలా రాజేశ్, ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, పృథ్వీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆహారం పంపిణీ

ఎల్‌బీనగర్‌లోని సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో దేశాయిపేటలోని బాలుర ఆశ్రమంలోని అనాథ పిల్లలకు ఆహారం పంపిణీ చేశారు. నగరంలోని పలు ఫంక్షన్ హాళ్లలో మిగిలిన ఆహారాన్ని స్వచ్ఛందంగా సేకరించి, అనాథ పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు శ్రీధర్, కవి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ యూనివర్సిటీ క్రీడలు

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సీఐ రవికుమార్

ఖిలావంగల్, సెప్టెంబర్ 22: బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా అంతర్ యూనివర్సిటీ క్రీడల పోటీలు ఆదివారం ముగిశాయి. బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్ పోటీల్లో కిట్స్ కళాశాల టీం గెలుపొందింది. హ్యాండ్‌బాల్‌లో కేయూ, కబడ్డీలో కేజీసీ, ఖోఖోలో యూసీపీఈ కేయూ, టేబుల్ టెన్నిస్‌లో కిట్స్, వాల్‌బాల్‌లో కేయూ, చెస్‌లో టీటీడబ్ల్యూడీసీ ఉట్నూర్ టీంలు విజయం సాధించాయి. వీరికి మామునూరు సీఐ రవికుమార్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ వెంకయ్య బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు టీ శ్రీకాంత్, కృష్ణవేణి, పీడీ డాక్టర్ కే సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

'చెదిరిన స్వప్నం రాజీవ్' గ్రంథావిష్కరణ

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 22: సీనియర్ న్యాయవాది ఏరుకొండ జయశంకర్ రచించిన 'చెదిరిన స్వప్నం రాజీవ్' గ్రంథాన్ని అభ్యుదయ రచయితల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పల్లేరు వీరస్వామి ఆదివారం ఆవిష్కరించారు. హనుమకొండలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డాక్టర్ ఏ హరిప్రసాద్ అధ్యక్షతన ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కన్న కలలు దేశ భవిష్యత్‌కు సాంకేతిక సౌభాగ్య రంగాల్లో గట్టి పునాధుల వంటివని వీరస్వామి అన్నారు. సభలో నిట్ ప్రొఫెసర్ మహేశ్వరపు సైదులు, ప్రొఫెసర్ డాక్టర్ వి.రమ, సీనియర్ న్యాయవాది మంగినపూడి సదాశివుడు, వ్యవసాయ జిల్లా శాఖాధికారి కె.అనురాధ, అన్వేక్షిక ప్రచురణకర్త డాక్టర్ దివ్య, డాక్టర్ కె.వెంకట్, సిరాజుద్దీన్, విద్యాసాగర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, అనసూర్య, ఎర్ర ప్రసూన, కాసర్ల సరోజ పాల్గొన్నారు.

దొంతికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

'వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి'

నల్లబెల్లి, సెప్టెంబర్ 22: మండంలోని ఫర్టిలైజర్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం వారు నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛంతోపాటు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు కాసం మధు మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ షాపుల్లో విజిలెన్స్ దాడులను ఆపాలని, కాంప్లెక్స్ ఎరువులను తమ షాపులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దొంతిని కలిసిన వారిలో యూనియన్ నాయకులు దేవ సుధీర్, ఎండీ ఖాజామొహినోద్దిన్, మామిండ్ల శ్రీనివాస్, గోనె వీరస్వామి, తిప్పని శ్రీనివాస్, శివరాత్రి శ్రీనివాస్, బత్తిని మహేశ్, కూస రమణారెడ్డి, డ్యాగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

ఖిలావరంగల్, సెప్టెంబర్ 22: పేకాడుతున్న నలుగురిపై ఆదివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్‌వీఆర్‌కాలనీలో పేకాడుతున్నట్లు సమాచారం వచ్చింది. టాస్క్‌ఫోర్స్ సీఐ పవన్‌కుమార్‌తోపాటు పోలీసులు సోదాలు నిర్వహించగా, ఎల్వీనగర్‌కు చెందిన వడ్రంగి దామెరకొండ ప్రశాంత్(25), శివనగర్‌కు చెందిన బార్బర్ జీ రవి(37), లేబర్‌కాలనీకి చెందిన రైల్వేస్టేషన్ పార్కింగ్ నిర్వాహకుడు హరీశ్(27), ఎల్వీనగర్‌నగర్‌కు చెందిన మెడికల్ రిప్రెస్టేటివ్(26) బీ సంతోష్ పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని నాలుగు మొబైళ్లు, ప్లే కార్డ్స్, రూ. 6,420 నగదును స్వాధీనం చేసుకొని ఇంతెజార్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వర్ధన్నపేట, సెప్టెంబర్ 22: ఇల్లంద శివారు ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. వాగు నుంచి ఇసుకను తీసి వరంగల్‌కు తరలించేందుకు వెళ్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అలాగే, ఇసుకను శుభ్రం చేసేందుకు ఉంచిన రెండు ట్రాక్టర్ ఇంజన్లను కూడా స్టేషన్‌కు తరలించి యజమానులపై కేసు నమోదు చేశామని ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడిగా ఓంకార్

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 22: పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడిగా వరంగల్ కొత్తవాడకు చెందిన గజ్జెల ఓంకార లింగంశాస్త్రీ ఎంపికయ్యారు. ఈ నెల 25న కొత్తవాడలో జరుగనున్న కార్యక్రమంలో ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఓంకార లింగంశాస్త్రీని అభినందించారు.

తూర్పుకోటలో ఉచిత వైద్య శిబిరం

ఖిలావరంగల్, సెప్టెంబర్ 22: తూర్పుకోట పోచమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం 37వ డివిజన్ కార్పొరేటర్‌లో వేల్పుగొండ సువర్ణ ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ అచ్చ లక్ష్మి, మత్స్య శాఖ సొసైటీ అధ్యక